గురుపూజలు

మానవునికి పరిణామమున తక్కువ కాలముననే ఉత్తమస్థితిని పొందుటకు యోగసాధన, యోగజీవనము ఎంతైనా ఆవశ్యకము. ఈ సాధనకు పలుమార్గములు తెలుపబడినవి. అన్ని విధములైన యోగ మార్గములకు మార్గదర్శకమైనవి శ్రీమద్భగవద్గీత, పతంజలి యోగశాస్త్రము. జీవితమును యజ్ఞార్థకర్మగా మలచుకొనుటయే ఈ సాధనల పరమావధి. ఇందుకు సామూహిక కృషి చాలా దోహదపడును. సహజీవనము యోగసాధనకు చక్కని సాధనము. సహజీవనముకాక ఏకాకిగా సాధన చేయుటవలన కాలక్రమమున ప్రయత్నమున పట్టు సడలిపోవును. అందుకే సనాతనులైన వేదర్షులు సత్త్రయాగములను నిర్వహించెడివారు. అట్టి సత్త్రయాగములకు నమూనాగా మాస్టర్ ఇ.కె. గారు గురుపూజా మహోత్సవములనే ప్రక్రియను అందజేసియున్నారు. ఈ మహోత్సవములలో యెందరో ఆధ్యాత్మిక సోదరులు తారతమ్యములు మరచి సకుటుంబముగా పాల్గొని పరమగురువుల సాన్నిధ్యమున ఆనందానుభూతిని పంచుకొనుచున్నారు.

గురుపూజా మహోత్సవములకు విచ్చేయు భక్తులకు సూచనలు

గురుపూజా మహోత్సవములకు వచ్చి పాల్గొనుట ఒక చక్కని అవకాశము. రామనామ క్షేత్రము ఎందరో మహానుభావులు, తపస్సంపన్నులైనవారు పాదము మోపిన దివ్యక్షేత్రము. అట్టి క్షేత్రమునందు నిర్వహింపబడు గురుపూజా యజ్ఞమునందు పాల్గొనడమనేది అపూర్వమైన అవకాశము. ఇందు పాల్గొనువారందరు ఈ అంశమును స్మరణలో నుంచుకొని క్రమశిక్షణను పాటించవలెను. క్రింది సూచనలను పాటించవలసినదిగా కోరుచున్నాము.

* అందరూ కూడ ఉదయము నుండి రాత్రి వరకు జరిగే అన్ని కార్యక్రమములలో పాల్గొనాలి. రూములలో వుండి కబుర్లు చెప్పుకొనడము, నిద్రపోతూ కాలక్షేపము చేయరాదు.
* స్త్రీలు, పురుషులు కూడా సంప్రదాయబద్ధమైన రీతిలో వస్త్రధారణ చేయాలి. నుదుట కుంకుమో, తిలకమో, విభూతియో ధరించాలి. ఆడపిల్లలు పలకిణీ వోణీలుకాని, చీరలు కాని ధరించాలి. పంజాబీ డ్రస్సులు, నైటీలు ధరించరాదు.
* కార్యక్రమములు జరుగుచుండగా ప్రాంగణమున నిశ్శబ్దముగా నుండాలి. గుంపులుగా కూడి మాట్లాడుకొనుట, గట్టిగా అరుచుట మొదలైన పనులు చేయరాదు.
* ఉదయం, సాయంకాలం 6 గంటలకు ప్రార్థనలో విధిగా పాల్గొనాలి. కార్యకర్తలిచ్చు సూచనలు పాటించి వారితో సహకరించాలి. ప్రార్థన మొదలగుటకు 10 ని॥లు ముందుగానే హాలులోకి చేరి వరుసలో కూర్చొనవలెను.
* గురుపూజా ప్రాంగణములోనికి ప్రవేశించే సమయంలోనే ప్రతి ఒక్కరు బ్యాడ్జీలు తీసుకొని విధిగా ధరించాలి. ప్రాంగణమున నున్నంతవరకు బ్యాడ్జీ తప్పనిసరిగా ధరించాలి. పూజలు అయిపోయి తిరిగి వెళ్ళే సమయమున బ్యాడ్జీని కార్యకర్తలకు అప్పగించాలి.

E.K C.V.V M.N

ఓం

ఆహ్వానము

కులపతి శ్రీమాన్ ఎక్కిరాల కృష్ణమాచార్య (మాస్టర్ ఇ.కె)

గారిచే సంకల్పించబడిన

మాస్టర్ సి.వి.వి. గురుపూజా మహోత్సవములు

ప్రతి సంవత్సరం వలెనే

2025 జనవరి 11, 12, 13 తేదీలలో

దివ్యక్షేత్రమగు

శ్రీరామనామ క్షేత్రం, గుంటూరు నందు

పూజ్య శ్రీ కొత్త రామకోటయ్య గారు

శ్రీశ్రీశ్రీ లక్ష్మణయతీంద్ర గురుదేవులు

పరమపూజ్యురాలైన **అమ్మ** (మాస్టర్ ఇ.కె. సతీమణి) గారి

దివ్యాశీస్సులతో

మాస్టర్ ఇ.కె. ఆధ్యాత్మిక సేవా సంస్థ

ఆధ్వర్యమున జరుగనున్నవి.

ఈ యజ్ఞమునందెల్లరు పాల్గొని

పరమగురువుల దివ్యాశీస్సులను పొందుదురుగాక

శ్రీ క్రోధి నామ సం॥ర
కార్తీక మాసము

మాస్టర్ ఇ.కె. ఆధ్యాత్మిక సేవా సంస్థ

కార్యక్రమములు

మాస్టర్ సి.వి.వి. గురుపూజా మహోత్సవములలో కార్యక్రమములు ప్రతిదినము ఉదయం 5.00 గంటలకు ప్రారంభించబడి వేదపఠనము, ప్రార్థన, ప్రవచనము, షోడశోపచార పూజ, అభిషేకము, హోమము, లలితా సహస్రనామ పూజ, భాగవత జనులచే ఆధ్యాత్మికోపన్యాసములు, శాస్త్రీయ సంగీతము మొదలైన సాంస్కృతిక కార్యక్రమములు రాత్రి 9.00 గంటల వరకు కొనసాగును. పవిత్రమైన ఈ యజ్ఞము నందు -

విశేష కార్యక్రమములు

తేది 11.1.2025	ఉదయం 10 గంటలకు	నామకరణములు
		అన్నప్రాశనములు
		అక్షరాభ్యాసములు
తేది 12.1.2025	ఉదయం 4 గంటలకు	ఉపనయనములు
తేది 13.1.2025	ఉదయం 8 గంటలకు	వివాహములు

శాస్త్రీయమైన ఆర్షపద్ధతిలో నిర్వహించబడును.

తల్లిదండ్రులకు గమనిక

1. గురుపూజా మహోత్సవములలో తమ పిల్లలకు నామకరణములు, అన్నప్రాశనములు, అక్షరాభ్యాసములు చేయించుకొనదలచినవారు 2024 డిసెంబరు 25వ తేదీలోగా కార్యనిర్వాహకులకు తమ పిల్లల పేర్లు, వయస్సు, చిరునామా వ్రాసి పంపిన చాలును. దీనిపై కార్యనిర్వాహకులు ఎట్టి ఉత్తర ప్రత్యుత్తరములు జరుపరు. ఉపనయనములు, వివాహములు చేయించుకొనదలచినవారు మా సంస్థయొక్క విశాఖపట్నం లేక గుంటూరు కేంద్రముల నుండి దరఖాస్తులను పొంది, నింపి మాకు పంపవలెను.
2. నామకరణములు, అన్నప్రాశనములు, అక్షరాభ్యానములు, తమ పిల్లలకు చేయించదలచినవారు తేది 11.1.2025న పిల్లలకు తలంట్లుపోసి, నూతన వస్త్రములు ధరింపజేసి, ఉదయం 9 గంటలకు గురుపూజా వేదిక వద్దకు చేర్చి నిర్వాహకులకు తెలియపరచవలెను.
3. తమ పిల్లలకు ఉపనయనము చేయింపదలచినవారు తేది 11.1.2025 సా॥ 5 గంటలకు గురుపూజా వేదిక వద్దకు వచ్చి తమ రాకను నిర్వాహకులకు తెలిపి తదుపరి కార్యక్రమ వివరములను వారి నుండి తెలిసికొని, వారు చెప్పిన విధముగా చేయవలెను.

ఇతర కేంద్రముల నుండి వచ్చు సోదరుల వసతి, భోజనాదులు
గురుపూజా ప్రాంగణమునందు తేది 10-1-2025 రాత్రి నుండి సిద్ధము చేయబడును.

విశాఖపట్నం సర్కిల్ :
(విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలు)
శ్రీ ఎక్కిరాల నుదర్శన లక్ష్మీనారాయణ
మాస్టర్ ఇ.కె. ఆధ్యాత్మిక సేవా సంస్థ
శ్వేతద్వీపం, చినముషిడివాడ,
విశాఖపట్నం - 530 051
ఫోన్ : 74168 53471

కాకినాడ సర్కిల్ :
(ఉభయ గోదావరి జిల్లాలు)
డా॥ ఎమ్.కె.ఎన్.ఎన్.ప్రసాద్
మాస్టర్ ఇ.కె. హోమియో వైద్యాలయం,
C/o డా॥ఎమ్.వి.సీత, 8-16-5/2,
సూర్యనివాస్, ప్రతాప్‌నగర్,
కాకినాడ - 533 004
ఫోన్ : 96764 62370

గుంటూరు సర్కిల్ :
(కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాలు)
శ్రీ ఓగిరాల రామచంద్రరావు
మాస్టర్ ఇ.కె. హోమియో వైద్యాలయం,
134-3-538
'7వ లైన్', పట్టాభి సీతారామనగర్,
నగరాలు, అమరావతి రోడ్,
గుంటూరు - 522 034
ఫోన్ : 94418 90096

నెల్లూరు సర్కిల్ :
(నెల్లూరు, చిత్తూరు జిల్లాలు)
శ్రీ పి. దయాళ్‌దాస్
16-1/133, మాధవపాటి అగ్రహారం,
నెల్లూరు - 524 001
ఫోన్ : 0861- 2328371

ఖర్గ్‌పూర్ :
డా॥ యు. మోహనరావు
బ్లాక్ నెం. ఇ/6, యూనిట్ - 2,
న్యూ సెటిల్‌మెంట్,
ఖర్గ్‌పూర్ - 721 301

శ్రీశైలం సర్కిల్ :
(కర్నూలు, మహబూబ్‌నగర్ జిల్లాలు)
శ్రీ కె. మురళీధరరావు
ప్రేమ నిలయం, వెస్ట్రన్ కాలనీ,
శ్రీశైలం ప్రాజెక్ట్(ఈస్ట్) - 518 102
ఫోన్ : 94406 30999

తాడిపత్రి సర్కిల్ :
(అనంతపురం జిల్లా, కర్ణాటక)
శ్రీ ఎన్.బి. రఘునాథ్
శ్వేతద్వీపం, విద్యానగర్ కాలనీ రోడ్,
రామాలయం వద్ద, తాడిపత్రి - 515 411
ఫోన్ : 98852 34263

హైదరాబాద్ సర్కిల్ :
(హైదరాబాద్, వరంగల్ జిల్లాలు)
శ్రీ ఎన్.వి. వేణుమాధవ్
6-8-596/27, రోడ్ నెం. 7, వెంకటరమణ కాలనీ,
ఖైరతాబాద్, హైదరాబాద్ - 500 004
ఫోన్ : 94404 47475

ఖమ్మం సర్కిల్ : (ఖమ్మం జిల్లా)
శ్రీ డి. రాములు
107, మాస్టర్ ఇ.కె. హోమియో వైద్యాలయం,
ద్వారకా రెసిడెన్సీ, గట్టయ్య సెంటర్
ఎన్.ఎస్.టి. రోడ్, ఖమ్మం - 507 001
ఫోన్ : 94410 18626

భద్రాచలం సర్కిల్ : (భద్రాచలం, మణుగూరు)
శ్రీ ఎ. వ్యానమూర్తి
మాస్టర్ ఇ.కె. హోమియో వైద్యాలయం,
డోర్ నెం. 10-153/1, కండక్టర్స్ కాలనీ,
సారపాక - 507 128
ఫోన్ : 98498 20921

కొత్తగూడెం సర్కిల్ : (కొత్తగూడెం, పాల్వంచ)
శ్రీ జి.రవిచందర్
శ్రీ ఎ.ఎన్. గోపాలరావు
మాస్టర్ ఇ.కె. ఆధ్యాత్మిక సేవా సంస్థ
Q.No. UM 21, వైటర్స్ బస్తీ,
కొత్తగూడెం - 507 101
ఫోన్ : 89197 07807